సింహం, నీటి గుర్రం

జాపార్కులోని జంతువులను దత్తత తీసుకున్న
గ్లాండ్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్ కంపెనీ

చార్మినార్, అక్టోబరు 1 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులోని జీరాఫీ, పులి, సింహం, నీటి గుర్రం, ఎలుగు బంటితో పాటు మరి కొన్ని పక్షులను సంవత్సరం పాటు దూలపల్లిలోని గ్లాండ్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్ కంపెనీ దత్తతకు తీసుకుంది.కంపెనీ సిఎస్ఆర్ ఎస్.రఘురామ్, సభ్యులు పి.సంపత్ కుమార్, స్వాతిలు కలిసి జూపార్కు క్యూరేటర్ ఎస్.రాజశేఖర్‌ను కలిసి 20 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. కాగా 2020,2021 సంవత్సరంలో కూడ గ్లాండ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ జూపార్కులోని జీరాఫీ, పులి, సింహం, నీటి గుర్రం, ఎలుగు బంటిని దత్తత తీసుకున్నాయని జూపార్కు అధికారులు వెల్లడించారు.

హైదరాబాద్ వార్త

డెంగ్యూ.. గడగడలాడిస్తోంది..

జిహెచ్ఎంసిలోని ఎంటమాలజీ సిబ్బంది కాలనీలు, బస్తీల్లో రసాయనాల పిచికారి లో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇళ్ల ఆవరణలో పరిస్థితులు, నీరు నిల్వ ఉందా, తద్వారా దోమలు వృద్ధి చెందుతున్నాయా.. అన్నది పరిశీలిస్తున్నారు. దాదాపు 50 శాతం ఇళ్లల్లో మొక్కల కుండీల కింద ఉండే ప్లేట్లలోనే లార్వా ఎక్కువగా కనిపిస్తుందని ఓ అధికారి తెలిపారు.

నగరాన్ని వణికిస్తున్న విష జ్వరాలు

ఆసుపత్రుల్లో పెరుగుతున్న బాధితులు ❒ ముందస్తు జాగ్రత్తతోనే నివారణ సాధ్యం

బెంబేలెత్తుతున్న జనం..

రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలో డెంగీ కలకలం సృష్టిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాలుగు రోజుల్లో వందకు పైగా కేసులు నమోదయ్యాయి. హఫీజ్‌పేట, రాయదుర్గం, మియాపూర్, కొండాపూర్, మాదాపూర్‌లలో బస్తీలు, కాలనీల్లో వైరల్, డెంగీ జ్వరాలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే నగరంలోని పలు నియోజకవర్గాల్లో కొన్ని ప్రాంతాల్లో చెత్తకుప్పలు, డ్రైనేజీ మురుగుతో రోడ్లు కంపు కొట్టడానికి తోడు ఎరతెరిపిలేని వర్షాలతో దోమలు, ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో సమీప కాలనీ వాసులకు ప్రాంతాల్లో జనానికి కంటిమీద కునుకు కరువవుతుంది. 2019లో గ్రేటర్‌లో రికార్డు స్థాయిలో డెంగీ కేసులు నమోదయ్యాయి. పదుల సంఖ్యలో బాధితులు మరణించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వస్తున్న జ్వర పీడితుల్లో 50 శాతానికి పైగా డెంగీ బాధితులే ఉంటున్నారని ఓ కార్పొరేట్ ఆసుపత్రి వైద్యుడు తెలిపారు. ఫీవర్, నీలోఫర్, ఉస్మానియా ఆసుపత్రికి వివిధ రకాల జ్వరాలతో వస్తున్న వారి సంఖ్య అధికమైంది. సాధారణ రోజుల్లో ఫీవర్ ఆసుపత్రి ఓపీకి 800 నుండి 1000 మంది వస్తుంటారు. ఇటీవల ఈ సంఖ్య 1200లకు పైగా ఉంటోందని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. వాతావరణ మార్పులతోను వైరల్, ఇతరత్రా జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి.

హైదరాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త : డెంగీ ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. నగరాన్ని డెంగీ గడగడలాడిస్తోంది. కేసుల సంఖ్య పెరుగుతోంది.. గ్రేటర్‌లో కొంత కాలంగా డెంగీ పాజిటివ్ కేసుల సంఖ్య అధికమవుతుంది. దోమల నియంత్రణకు పగడ్బంధీగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి ఆదివారం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందోళనకరంగా మారుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా నమోదు అవుతున్న డెంగీ కేసులలో 50శాతానికి పైగా బాధితులు నగరానికి చెందిన వారు కావడమే గమనార్హం. జిహెచ్ఎంసి లెక్కల ప్రకారం నాలుగు నెలల్లో నమోదైన డెంగీ కేసులు పరిశీలిస్తే జూన్‌లో 181, జులైలో 283,ఆగస్టులో 829, సెప్టెంబరులో 748 కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. కాగా, నగరంలో ఎంటమాలజీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగానికి సమన్వయం కొరవడటంతో కేసులు పూర్తిస్థాయిలో నమోదు కావట్లేదు. జ్వరం వచ్చిన అయిదు రోజులలోపు ఎన్ఎస్1 టెస్ట్‌తో డెంగీ ఉందా లేదా గుర్తించవచ్చు. సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కోలుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. అయిదు రోజులు దాటితే ఐజీఎం-ఎలీసా పరీక్ష తప్పనిసరి. డెంగీ ఫలితం ఆలస్యమైతే సీబీపీ చేయించుకోవాలి. ప్లేట్‌లెట్లు తగ్గినట్లు కనిపిస్తే అప్రమత్తం కావాలి.

ఇళ్లలోనే డెంగీ దోమలు..

జిహెచ్ఎంసిలోని ఎంటమాలజీ సిబ్బంది కాలనీలు, బస్తీల్లో రసాయనాల పిచికారిలో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇళ్ళ ఆవరణలో పరిస్థితులు, నీరు నిల్వ ఉందా, తద్వారా దోమలు వృద్ధి చెందుతున్నాయా అన్నది పరిశీలిస్తున్నారు. దాదాపు 50 శాతం ఇళ్ళల్లో మొక్కల కుండీల కింద ఉండే ప్లేట్లలోనే లార్వా ఎక్కువగా కనిపిస్తుందని ఓ అధికారి తెలిపారు. ఇళ్ళ సజ్జాలపైన ఓ మూలన పడేసిన ప్లాస్టిక్ వస్తువులు, కూలర్లు, టైర్లలోనూ వర్షపు నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ఇటీవల సరూర్‌నగర్‌లోని ఓ ఇంటికి వెళ్ళగా పది మొక్కల కుండీలు ఉంటే కుండీల కింద ఉండే ప్రతి ప్లేట్‌లో లార్వా ఉంది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పాం మేమిద్దరం ఉద్యోగం చేస్తాం ఇవన్నీ చూసుకునే వాళ్ళు లేరు పిల్లలకు తెలియదు కదా అని సమాధానమిచ్చారని చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు తెలిపారు. మరో ఏరియాలో ఇంజనీరింగ్ చదివే బ్యాచ్‌లర్లు ఉన్నారు. వారి గదిలోని కూలర్‌లో లార్వా అధికంగా ఉంది. దోమలు వృద్ధి చెందకుండా ఏం చేయాలన్నది వారికి వివరించామని ఆయన చెప్పారు. చెరువులు, కుంటల వద్ద క్యూలెక్స్ దోమలు ఎక్కువగా ఉంటాయి. ఈ మధ్య ఏడిస్ ఈజిప్ట్ దోమలు కనిపిస్తున్నాయి. పర్యాటక ప్రదేశాలకు సరదాగా గడిపేందుకు వెళ్ళే ప్రజలు పడేసే ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ గ్లాస్‌లు, ఇతర వస్తువుల్లో నీరు నిలిచి డెంగీ దోమల వృద్ధికి దారి తీస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

దంచికొట్టిన వర్షం

హైదరాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త : నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. వివిధ పనులపై బయటకు వెళ్లిన నగర వాసులు తడిసి ముద్దయ్యారు. ఒక్కసారిగా కురిసిన వానతో రోడ్లపై వరద నీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు.పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి ట్రాఫిక్ జామ్ అయింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో వర్షం పడింది. ఈ సీజన్‌లో కుంబపోతగా కురుస్తున్న వర్షాలతో మహానగరం నిండా మునుగుతోంది. వద్దంటే వానలు కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు, బస్తీలు తరచూ జలమయమౌతున్నాయి. ఎటు వైపు చూసినా చెరువులను తలపిస్తున్నాయి. శనివారం సైతం నగరంలోని పలుచోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షం పడింది. దీంతో అనేక చోట్ల రహదారులు జలమయమయ్యాయి. రోడ్లు బాగా దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్ప డింది. ఉపరితల ద్రోణి, ఆవర్తనం ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది పాతనగరం లో పలు చోట్ల కుంభవృష్టి కురవడంతో పలు ప్రాధాన రహదారులు, లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు పోటెత్తింది. రాగల రెండు రోజులపాటు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశాలున్నట్లు బేగంపేట్‌లోని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండాలని అత్యవసరమైతేనే బయటకు రావాలని వాతావరణ శాఖ పేర్కొంది. మేఘాలు దట్టంగా కమ్ముకొని కురిసిన వర్షానికి రోడ్లన్ని వరద కాలువలుగా మారాయి. ఎల్బీనగర్, సైదాబాద్, మలక్‌పేట్, చాదర్‌ఘాట్, రాంనగర్, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసి క్రాస్ రోడ్, నారాయణగూడ, అంబర్‌పేట, నల్లకుంట,బర్కత్‌పుర, కాచిగూడ, నారా యణ గూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, ట్యాంక్‌బండ్,బషీర్‌బాగ్, కోఠి, ఖైరతాబాద్, నాంప ల్లి, బషీర్‌బాగ్, ఖైరతాబాద్, మంగళ్‌హాట్, ఆఫ్జల్‌గంజ్, కర్మన్‌ఘాట్, మీర్‌పేట్, రాజేంద్రనగర్, అత్తాపూర్, గండిపేట్,నాచారం, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్,అబ్దుల్లాపూర్‌మెంట్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్,బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి,నానక్‌రాంగూడ, కోఠి,నాంపల్లి, దాసుసలాం, పాతబస్తీ, జీడిమెట్ల, మల్కాజిగిరి, ఉప్పల్, బోడుప్పల్, రామంతాపూర్, బోయినపల్లి, అల్వాల్, బోరబండ, యూసఫ్‌గూడ, మైత్రివనం, బేగంపేట,తార్నాక, కుషాయిగూడ, ఈసీఐఎల్, నాచారం, మారేడ్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, కుత్బుల్లాపూర్, గాజులరామారం,మూసాపేట, కూకట్‌పల్లి, నిజాంపేట, ప్యాట్నీ, బేగంపేట, చిలకలగూడ, సికింద్రాబాద్ వారసిగూడ, కంటోన్మెంట్ ప్రాంతాల్లో వర్షం కురిసింది.

సరస్వతి దేవి అలంకారం పూజలు

యాకుత్‌పుర, అక్టోబరు 1 ప్రభాతవార్త : శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఈ నెల 2వ తేదీ ఆదివారం మీరాలం మండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయంలో శ్రీ సరస్వతి దేవి అలంకారం పూజలు జరగనున్నాయని దేవాలయం కమిటి చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు.ఆదివారం ఉదయం 8.30 గంటలు నుంచి సాయంత్రం 5.30 గంటలు వరకు చిన్నారులకు ప్రత్యేక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, భక్తులు అక్షరాభ్యాస పూజలో పాల్గొని శ్రీజ్ఞాన సరస్వతిదేవి అమ్మవారి కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు ట్యాంక్‌బండ్‌పై సండే ఫన్‌డే

హైదరాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త : సండే ఫన్‌డే కార్యక్రమానికి ట్యాంక్‌బండ్ మరోసారి వేదిక కానుంది. చాలా రోజుల గ్యాప్ తర్వాత ఆదివారం సండ్ ఫన్‌డేను నిర్వహించనున్నట్లు అర్బన్ డెవలప్‌మెంట్ చీఫ్ స్పెషల్ సెక్రటరీ ఆరవింద్‌కుమార్ ట్వీట్ చేశారు. అక్టోబరు 2వ తేదీన సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ సండే ఫన్‌డే కొనసాగుతుందని తెలిపారు. బతుకమ్మ ఉత్సవాలతో పాటు దసరా వేడుకలను తలపించేలా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తినుబండారాలు, హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. సండ్ ఫన్‌డే నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు. విజిటర్లకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కల్పించారు.

మేస్త్రీతో వెళ్తున్న మహిళా కూలీ దుర్మరణం

సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: మోటార్ సైకిల్‌పై మేస్త్రీతో వెళ్తున్న ఓ మహిళా కూలీ ప్రమాదానికి గురై మృతి చెందింది. మోటార్ సైకిల్ అదుపు తప్పడంతో కింద పడ్డ ఆమె తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందగా మేస్త్రీకి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం నగర శివార్లలోని బాలాపూర్ పిఎస్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. చంపాపేట్‌కు చెందిన లక్ష్మి (35) అనే కూలీ పని నిమిత్తం మల్లాపూర్‌కు వెళ్ళి మధ్యాహ్నం మేస్త్రీ ఇస్మాయిల్‌తో ఆర్‌సిఐ రోడ్డు గుండా తిరిగి వస్తుండంగా మోటర్ సైకిల్ అదుపు తప్పింది. దీంతో ఆమె రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయం కావడంతో తుదిశ్వాస విడిచింది. గాయపడ్డ మేస్త్రీని పోలీసులు ఆసుపత్రికి తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

రాజరాజేశ్వరిదేవిగా బల్కంపేట ఎల్లమ్మ

రంగుల గాజులతో అమ్మవారికి అలంకరణ

సంజీవరెడ్డి నగర్, అక్టోబరు 1, ప్రభాతవార్త : బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో శ్రీదేవి దసరా శరన్నవరాత్రోత్సవముల సందర్భంగా శనివారం శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి భక్తులకు శ్రీ రాజరాజేశ్వరిదేవి అంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యే అభిషేకాలు నిర్వహించారు. మూలవిరాట్ నందు అన్ని రకాల రంగుల గాజులు, పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ అలంకార పూజా కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ వి.అనిల్ కుటుంబ సమేతంగా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చండీ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అవార్డు గ్రహీత జయప్రద రామ్మూర్తి ఫ్లూట్ వాయిద్య కళాకారిణిచే సంస్కృతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ట్రస్టీ కె.సాయిబాబాగౌడ్, దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి ఎస్.అన్నపూర్ణ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఊరెళ్తున్నారా..?

ఇల్లు జాగ్రత్త.. నగలు, విలువైన వస్తువులు, లాకర్లలో ఉంచాలంటున్న పోలీసులు
ఇప్పటికే నగరంలోకి దొంగల ముఠాలు
సమాచారం ఇస్తే గస్తీ ముమ్మరం
అనుమానం వస్తే డయల్ -100కు ఫోన్ చేయాలి



హైదరాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త : దసరా-బతుకమ్మ వేడుకలు వచ్చిందంటే చాలు.. ఇప్పటికే దొంగల ముఠాల కళ్లన్నీ హైదరాబాద్‌పైనే ఉంటాయి. దసరా పండుగను పురస్కరించుకుని ఊరికి వెళ్తున్న వారు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పండుగ సెలవులతో చాలా మంది ప్రయాణాలు చేస్తారని, ఇదే అదనుగా దొంగలు చేతి వాటం ప్రదర్శిస్తారని అంటున్నారు. దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టి నా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామని పోలీసులు పేర్కొంటున్నారు.

దసరాకి ఊరెళ్లే వారికి పోలీసులు సూచనలు..

హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్‌లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సిఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సిసిటివీలను ఇన్‌స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సిసి కెమెరాలు అమర్చుకోవాలి • విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు • ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు • బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు. తమతోపాటే తీసుకెళ్లాలి • ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి • గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉండాలి • ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి • పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి • విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు • విలువైన వస్తువుల సమాచారాన్ని ఇతరులకు చెప్పకూడదు • ఆరుబటయ వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్‌మెన్, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి • ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లెవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి • టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి • బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు • ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం • స్మార్ట్ ఫోన్ ద్వారా మానిటరింగ్ చేసుకునే విధంగా టెక్నాలజీ ఉపయోగించుకోవాలి • హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్, ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివిలు ఆన్లైన్, మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్‌కు ఇవి ఎంతో ఉపయుక్తం • రూ.కోట్లు ఖర్చు చేసిన ఖరీదైన ఇళ్లను నిర్మించుకున్న వారు తాళం విషయంలో విఫలమవుతుంటారు. అలా కాకుండా ఇంటికి సెంట్రల్ లాకింగ్‌తోపాటు అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలి • ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టంని వాడడం మంచిది • తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా?లేరా? అనేది తెలియదు • సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది • ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్‌లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటీ ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది • సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి. కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి • ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసుస్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం • అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి • ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి • నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్‌ను నియమించుకోవాలి • కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి • రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకొని రిజిస్ట్రర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి • ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది • దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తారు • కాలనీలో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్‌కు సమాచారం ఇవ్వాలి.

గాంధీ ఆస్పత్రి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నేడు గాంధీ విగ్రహం ఆవిష్కరించనున్న సిఎం కెసిఆర్

సికింద్రాబాద్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : గాంధీ ఆస్పత్రి ముందు ఏర్పాటు చేసిన 16 అడుగుల మహాత్మగాంధీ విగ్ర హాన్ని అదివారం ఉదయం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆవిష్కరిస్తారని రాష్ట్ర పశుసంవర్థక, మత్స్య, పాడి పరిశ్రమల అభి వృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం ఇక్కడ జరుగుతున్న సుందరీకరణ, బహిరంగ సభ ఏర్పాట్లను హైద్రాబాద్ జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమీషనర్ లోకేష్‌కుమార్, ఐజీ విక్రమ్‌సింగ్ మాన్, ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్, నార్త్‌జోన్ డీసీపీ చందన దీప్తి, జోనల్ కమిషనర్ బండారు శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎండీఏ ఎస్ఈ పరం జ్యోతి వివిధ శాఖల అధికారులతో పాటు పరిశీలించారు.



దళిత బంధుతో అభివృద్ధి చెందాలి
- ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

మెహిదీపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త : దళిత బంధుతో దళితులు అభివృద్ధి చెందాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లంగర్‌హౌస్ డివిజన్ రాందాస్‌పురకు చెందిన మీనాక్షి దళిత బంధు పథకం ద్వార రూ. 10 లక్షల నిధులతో సెంట్రింగ్ సామాగ్రిని కొనుగోలు చేయడంతో శనివారం టోళిచౌకి మెరాజ్ కాలనీలోని మజ్లిస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కార్వాన్ నియోజకవర్గంలోని అర్హులైన దళితులకి దళిత బంధు పథకం ద్వార మంజూరైన యూనిట్లను విడతల వారిగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో దరఖాస్తు చేసుకున్న ఎవరికైనా దళిత బంధు రాకుంటే తనను సంప్రదించాలన్నారు. లబ్ధిదారుల నుంచి దళారులు ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరి వెంట మజ్లిస్ పార్టీ మహిళానేత మత్స్య రేణుక, ఉమారాణి కార్యకర్తలు ఉన్నారు.

కౌసర్‌కు అంబేద్కర్ చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే కౌసర్‌ను కలిసిన గోల్కొండ సీఐ నూనె వెంకటేశ్వర్లు : గోల్కొండ పోలీస్ స్టేషన్ సీ.ఐగా బాధ్యతలు చేపట్టిన నూనె వెంకటేశ్వర్లు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌ను శనివారం టోలిచౌకికి మెరాజ్ కాలనీలోని కార్యాలయంలో మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు మరుగుపడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని జివిఆర్ కరాటే ఆర్ట్ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నాడిక్కడ అకాడమీలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అత్యంత పవిత్రమైన పండుగ బతుకమ్మ పండుగని, దీనిని తరతరాలుగా గుర్తు పెట్టుకునే పవిత్రంగా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. టిఆర్ఎస్ నాయకురాలు విజితరెడ్డి మాట్లాడుతూ పూలనే దేవతగా పూజించే బతుకమ్మ పండగను మహిళలు ప్రతి ఏడాది జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు, వారి తల్లులు, మాధవి, వీణా,సంధ్యారాణి, అంబిక, స్నేహ, అమృతరెడ్డి, యోగిని, జానికి, షైనీ, ఘణసంతోషిణి, అనగ, అభి తదితరులు పాల్గొన్నారు.

కేసిఆర్ పథకాలు దేశంలో ఆదర్శంగా నిలిచాయి
- ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. శనివారం గృహ లక్ష్మి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 10 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఇద్దరికి రూ.3 లక్షల విలువ చేసేత సిఎంఆర్.ఎఫ్,ఎల్ఓసీ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, దళిత బంధు వంటి పథకాలతో లక్షలాది మంది ప్రయోజనం పొందారన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులకు భారం పడకుండా ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి తహశీల్దార్ హసీనా, బోయిన్‌పల్లి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్. శ్రీనివాస్, మాజీ బోర్డు సభ్యుడు ప్రభాకర్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, పనస సంతోష్, సదానంద్ గౌడ్, తేజ్‌పాల్, గంగారామ్, భాస్కర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుమన్‌కుమార్‌కు సన్మానం

గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 1, ప్రభాతవార్త : దాదాపు రెండుసంవత్సరాలు పాటు సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్‌గా కొనసాగిన సుమన్‌కుమార్ సిసిఎస్‌కు బదిలీపై వెళ్లారు. శనివారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సుమన్‌కుమార్‌ను ఎస్ఐలు, పోలీసు సిబ్బంది శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐలు, సిబ్బంది ట్రాఫిక్ నివారణ కొరకు తొడ్పాటు అందించినట్లు చెప్పారు. ఉద్యోగ రీతా ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాధారణమన్నారు. ఎక్కడ విధులను నిర్వహించిన పోలీసు విభాగానికి మంచిపేరు తీసుకురావాలని ఎస్ఐలు, పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సుధాకర్, శ్రావణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానిస్తున్న పోలీసు సిబ్బంది

ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రాథమిక వైద్యం అందించే అవకాశం కల్పించాలి
- తెలంగాణ రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంఘం

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త : రాష్ట్రంలోని ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రాథమిక వైద్యం అందించే అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు ఎండి హుస్సేన్ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 1273 జీవోను తీసుకువచ్చి గ్రామీణ వైద్యులు శిక్షణ ఇప్పించారన్నారు. ఆతర్వాత 429 జీవోను తీసుకువచ్చి వెయ్యిగంటల ట్రైనింగ్ ఇచ్చారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా జీవో 428ను అమలు చేసి శిక్షణ ఇప్పించారని తెలిపారు. అయితే జీవోలోని కొన్ని అంశాల్లో ప్రామిక చికిత్స చేయవద్దని సూచించారని, ఫలితంగా అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించే అవకాశం ఉండదన్నారు. ఇటీవల మంత్రి హరీష్‌రావును కలిసి తమ సమస్యలను విన్నవించగా సానుకూలంగా స్పందించారన్నారు. ప్రాథమిక చికిత్స విషయంతో ప్రభుత్వం పున:పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు సయ్యద్, అరీఫుద్దీన్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా ఆవుల రాజుయాదవ్ నియామకం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 1, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా ఆవుల రాజుయాదవ్ నియమితులయ్యారు. శనివారం రాష్ట్రమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ రాజుయాదవ్‌కు నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజుయాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు కొమ్ము అశోక్‌యాదవ్, సలహాదారు గుడిగే శ్రీనివాస్‌యాదవ్, చిగుర్ల శ్రీనివాస్, చేగొండ రాజన్నయాదవ్, రమేష్‌యాదవ్, రాజేందర్‌యాదవ్, మధుయాదవ్, సాయిప్రసాద్, నర్సింహులు తదితరులు మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను ఘనంగా గజమాలతో సన్మానించి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి తలసానిని గజమాలతో సత్కరిస్తున్న సభ్యులు

అంబర్‌పేట ఇండోర్ స్టేడియంలో బతుకమ్మ సంబురాలు

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త : అంబర్‌పేట ఇండోర్ స్టేడియంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్వాహకురాలు నీరజా ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు, మెహిందీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా సీనియర్ బిజెపి నాయకులు చింతల శ్రీనివాస్ మూదిరాజ్ హాజరై ప్రసంగించారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబురాలు జరుపుకోవడంఅన్ని విధాలుగా మంచిదని, ముఖ్యంగా ఆరోగ్య వికాసానికి ఎంతో తోడ్పాటును అందిస్తుందన్నారు. మానసికంగా ఉండడానికి బతుకమ్మ ఉత్సవాలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధికారప్రతినిధి యెడెల్లి అజయ్‌కుమార్, సీనియర్‌బిజెపి నేతలు ఎక్కాల నందు, బిజెపి దళితమోర్చ ప్రధాన కార్యదర్శి ఎక్కాల శ్రీకాంత్, ఉపాధ్యక్షుఉడ నాగరాజుచారి, స్కిల్ డెవలప్‌మెంట్ సభ్యులు వనజ, హర్షిణి, చంద్రకళ, ఆయుషా బేగం, సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

పైవేటీకరిస్తే దేశవ్యాప్తంగా నిరవదిక సమ్మె
ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు

నిరసన తెలుపుతున్న జేఏసీ నేతలు సాయిబాబు, రత్నాకర్‌రావు, సదానందం

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం విద్యుత్ సంస్థల ప్రవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే దేశవ్యాప్తంగా ఉన్న 20లక్షల మంది ఉద్యోగులు, ఇంజనీర్లలో నిరవధిక సమ్మె చేస్తామని అలాగే పుదుచ్చేరిలో విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతున్నామని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు తెలిపారు. ఈమేరకు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి విద్యుత్ శాఖ డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను ప్రైవేట్ పరం చేసేందుకు ఈనెల 27న టెండర్లు పిలవడం జరిగింది.దీంతో ఉద్యోగులు దీన్ని వ్యతిరేకిస్తూ 28వ తేదీనుంచి సమ్మె చేస్తున్నారు. ఈనేపథ్యంలో శనివారం పుదుచ్చేరి ఉద్యోగులకు మద్దతుగా టిఎస్ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ముందు పవర్ ఇంజనీర్స్ జేఏసీ నిరసన ప్రదర్శన చేసింది. ఈ సందర్భంగా ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జేఏసీ నేతలు మాట్లాడుతూ గతనాలుగు రోజులుగా పుదచ్చేరి విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు సమ్మెకు దిగారని వారు ఒంటివారు కాదని దేశవ్యాప్తంగా ఉన్న 20లక్షలమంది ఇంజనీర్లు ఉద్యోగులు వారికి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.సదానందం, వెంకట నారాయణరెడ్డి, అంజయ్య, పి.విరావు, పవన్‌కుమార్, ప్రశాంత్, వేణు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యల పరిష్కారానికి చొరవ

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త : కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యగా పలు బస్తీలలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ నేతలు చొరవ తీసుకున్నారు. దీంతో పారిశుద్ధ్య పనులను చేపటడంతో స్థానిక బస్తీవాసులు హర్షం వ్యక్తం చేశారు. పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు చొరవతో పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ ఈ పనులను పర్యవేక్షించగా, జిహెచ్ఎంసి శానిటేషన్ ఎఎంహెచ్‌వో జ్యోతిబాయి, ప్రతాప్, ప్రదీప్‌రెడ్డి, అంజి, హరినాథ్, కన్నా సహకారంతో ఈ పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ జ్ఞానేశ్వర్‌గౌడ్, గ్రేటర్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్,స్థానిక నాయకులు శ్యామ్‌రావు, శ్రీహరి, అరవింద్, కృష్ణ, విగ్నేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో చెత్త తొలగింపజేస్తున్న పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్

పింఛన్లు అందజేస్తున్న టీ.ఎన్.శ్రీనివాస్

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కంటోన్మెంట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త : పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీచైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. కంటోన్మెంట్ 2వ వార్డు అర్జున్ నగర్‌లో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు మంజూరైన ఆసరా పింఛన్లను టీ.ఎన్.చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమార్ ముదిరాజ్, దేవులపల్లి శ్రీను పాల్గొన్నారు.

రాజాసింగ్‌కు మద్దతుగా ర్యాలీ

ప్లకార్డులు చేత బూని ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గోషామహాల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త : గోషామహాల్ నియోజకవర్గం బిజెపిశాసనసభ్యులు టి.రాజాసింగ్‌పై నమోదు చేసిన పిడియాక్టును రద్దు చేయాలని బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ, కార్పొరేటర్ శశికళకృష్ణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హిందీనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు టి.రాజా సింగ్‌కు మద్దతుగా ప్రజల నుంచి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వి. గోపాల్, రఘు, అశ్విన్, బి.దుర్గాప్రతాప్ పాల్గొన్నారు.

నాట్యోత్సవం..శక్తి పురస్కారాల ప్రదానం

చిక్కడపల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త : కళానిలయం, తెలంగాణ జాగృతి సరస్వతి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి సంయుక్త ఆధ్వ ర్యంలో నవరాత్రి నాట్యోత్సవం-శక్తి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం రాత్రి జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త హాజరై ఈ పురస్కారాలను అందించి గౌరవించారు. సభకు ప్రముఖ గాయనీ హైమావతి భీమన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాసరి రమ్యా, డాక్టర్ రఘు డాక్టర్ కె.వీరభోగ వసంతరాయలు, బిజెపి సీనియర్‌నేత వంశీకృష్ణ, నిర్వాహక సంస్థ ప్రతినిధులు కె.సురేందర్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లపై వేదింపులు ఆపాలని
నేటి నుంచి ఆమరణ నిరాహారదీక్ష

సైఫాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త : నగరంలో ఆటో డ్రైవర్లపై కొనసాగుతున్న పోలీసులు, ఆర్టీఎ అధికారుల వేదింపులు అపాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నుంచి బండ్లగూడలోని ఆర్టీఎ కార్యాలయం ఎదురుగా ఉన్న తమ యూనియన్ కార్యాలయంలో ఆమరణ నిరాహారదీక్ష చేపడుతున్నట్లు తెలంగాణ ఆటో జెఎసి రాష్ట్ర కన్వీనర్ అమానుల్లాఖాన్ హెచ్చరించారు. 9 రోజుల్లోగా ప్రభుత్వం స్పందించకపోతే 10వ రోజు నుంచి ఆటో బంద్ చేపడతామని హెచ్చరించారు. శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు పోలీసుల, ఆర్టీఎ అధికారుల వేదింపులు ఎక్కువైనాయని, ఆటోలపై రాంగ్ పార్కింగ్ కేసులు పెట్టి ఆటోలను జప్తు చేస్తున్నారని మరొక ప్రక్క ఆటో ఫైనాన్సర్లు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. పొరుగు రాష్ట్రాలతో సమానంగా ఆటో మీటర్ ఛార్జీలను పెంచాలని కోరారు. 2014 ఎన్నికల్లో కెసిఆర్ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సత్తిరెడ్డి, అజిమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ, బీసీలు ఏకమైతే రాజ్యాధికారం మనదే : నారగోని స్పష్టం

సైఫాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త : రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శనివారం నాడిక్కడ జె.ఈశ్వరీబాయి విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వి.జి.ఆర్.నారగోని మాట్లాడుతూ దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ రిపబ్లికన్ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఆ తరువాత పార్టీలో చేరిన జె.ఈశ్వరీబాయి ఎమ్మెల్యేగా ఎన్నికై దళితుల అభున్నతి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలు ఏకమైతే రాజ్యాధికారం మనదేనని స్పష్టం చేశారు. ఇందుకోసం మనమం దరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో తమ పార్టీని బలోపేతం చేస్తామని, వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేపూరి రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వారు ఈశ్వరీబాయి విగ్రహానికి నివాళులు అర్పించారు.

నివాళులు అర్పిస్తున్న నాయకులు

అసైన్డ్‌భూములు కలిగి ఉన్న వారికి సంపూర్ణ హక్కులు కల్పించాలి

చిక్కడపల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త : రాష్ట్రంలో అసైన్డ్‌భూములు కలిగి ఉన్న వారికి సంపూర్ణ హక్కులు కల్పించాలని అసైన్డ్ భూముల యజమానుల సంక్షేమ సంఘం రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు ఈ.శివయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సంఘం సలహాదారు డి.సుదర్శన్‌బాబు, బీసీ వికాలసమితి అధ్యక్షుడు బి.నర్సింగరావు, కార్మికవిభాగం నేత ఎం.రవీందర్‌గౌడ్, రుద్రారం శంకర్, కె.బాలకృష్ణ, దాసరి యాదగిరి పాల్గొని ప్రసంగించారు. ప్రజల నుంచి నాయకులు వందల ఎకరాల్లో అసైన్డ్ భూములు లాక్కుని వారివద్దే పెట్టుకున్నారని, ఈ భూములను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఎస్.నర్సింగరావు, శామ్యూల్, ఎన్ఎస్.డేవిడ్, కుర్మ మహేందర్, డి.శంకర్, పాకాలఅశోక్, వెంకటస్వామి, పెరుమాండ్ల లక్ష్మణ్, బట్టు కృష్ణ పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న ముఠాగోపాల్

ఘనంగా బతుకమ్మ సంబురాలు

చిక్కడపల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త : మన సంస్కృతి సంప్రదాయాలు సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలుస్తాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బతుకమ్మ సంబురాలను శనివారం చిక్కడపల్లిలోని న్యూ ఎరా జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను ప్రారంభించిన అనంతరం ముఠాగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, నేటి తరానికి ఈ విషయంలో చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు కూడా చొరవ చూపాలన్నారు. న్యూ ఎరా విద్యాసంస్థల డైరెక్టర్‌లు డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నేటి పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియాలకు దూరంగా ఉండడానికి బతుకమ్మ లాంటి వేడుకలు వారిలో పరివర్తన చెందేలా చేస్తాయన్నారు. పిల్లల్లో భక్తిభావం పెరగాలంటే ఇటువంటి ఉత్సవాల్లో భాగస్వాములు అవడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ ఎల్‌వి.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంబురాలు అంబరాన్నంటాయి.

పెన్షన్ కార్డుల పంపిణీ

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త : నల్లకుంట డివిజన్‌లోని నరసింహబస్తీలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, జిహెచ్ఎంసి కార్పొరేటర్ అమృత శనివారం అర్హులైన వృద్ధులకు నూతన ఆసరా పెన్షన్ కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్‌పై అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నాం
రాష్ట్ర అధికార ప్రతినిధులు వెంకటేష్ చౌహాన్, సాంబశివగౌడ్

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త : బహుజన రాజ్యాధికారం దిశగా నడిపించేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అని అలాంటి గొప్ప నాయకుడిని వ్యక్తిగతంగా టిఆర్ఎస్ నేతలు మాటల దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఎస్‌పి రాష్ట్ర అధికార ప్రతినిధులు వెంకటేష్ చౌహాన్, డాక్టర్ సాంబశివగౌడ్, కె.అరుణ క్విన్ అన్నారు. ఈమేరకు శనివారం బిఎస్‌పి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్ఎస్‌పి నాయత్వంలో బిఎస్‌పి గ్రామస్థాయిలో బలోపేతాన్ని చూసి ఓర్వలేక కెసిఆర్ తన రాజకీయ చంచాలతో వ్యక్తిగతంగా,అసత్య ఆరోపణలు చేయిస్తున్నారన్నారు. టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అవినీతి పాలైందని దేశ హోంమంత్రి అమిత్‌షా స్వయంగా కెసిఆర్ పాలనను ఉద్దేశించి భవిష్యత్‌లో తెలంగాణ సిఎం జైలుకు వెళ్లడం కాయమన్నారన్నారు. లక్షల కోట్ల కాళేశ్వరం కుంభకోణం, లిక్కర్ స్కాంలో సిఎం కెసిఆర్ కుటుంబ సభ్యులపై ఐటీ దాడులు జరుగుతున్నాయంటే కెసిఆర్ పాలన ఎలా ఉందో చూసి టిఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలన్నారు. టిఆర్ఎస్‌లోని కొందరు గడీకాపలాదారులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై అవాక్కులు చెవాక్కులు విసురుతున్నారని తీరు మార్చుకోకపతే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న వెంకటేశ్ చౌహాన్, సాంబశివగౌడ్

3లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు విడుదల చేయాలి
- బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, అక్టోబరు 1, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు ఇస్తే వికలాంగులు వారి వాటాగా రావాల్సిన ఉద్యోగాలు వస్తాయని రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక అధినేత కొల్లినాగేశ్వరరావు, బిజెవైఎం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు, మహబూబ్ నగర్ జిల్లా బిజెపి ఇంచార్జ్ జి.భరత్‌గౌడ్ సహకారంతో దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. డాక్టర్ లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌తో కలిసి వీటిని పంపిణీ చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నగర నాయకుడు ఎ.వినయ్‌కుమార్, ఉపేందర్, నవీన్, గోకా మంగళ, సికె.శంకర్, సోమసతీష్,

అభివృద్ధిలో సికింద్రాబాద్ ఆదర్శవంతం
డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

పింఛన్ మంజూరు పత్రాలు అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యాకలాపాల నిర్వహణలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలుపడానికి విశేషకృషి జరుపుతున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. బౌద్ధనగర్ డివిజన్‌లో అధికారులతో పాటు ఇంటింటికి తిరుగుతూ మంజూరైన పింఛన్ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. అనంతరం మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్‌తో పాటు మెట్టుగూడ డివిజన్‌కు చెందిన లబ్దిదారులకు సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజవకవర్గంలో అర్హులైన వారందనికి పింఛన్‌లు అందజేయడానికి ఏర్పాట్లు జరుపుతున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం కూడా సానుభూతితో వ్యవహరించాలని సూచించారు. నియోజక వర్గంలో ఒకదఫా ఇంటింటికి తిరిగి ఆసరా గుర్తింపు కార్డులను అందజేశామని,మరోసారి అర్హులైన వారందరి ఇళ్ళకు వెళ్లి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యాక్రమంలో నేతలు కిషోర్‌కుమార్ గౌడ్, కిరణ్‌కుమార్ గౌడ్, రామేశ్వర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

బాపూజీ నగర్‌లో అన్నదానం

1వ వార్డు బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్ నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బానుక మల్లికార్జున్, హరిశ్, దినేశ్, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు నర్సింహ్మ, ప్రేమ్, అజిత్ కళ్యాణ్, కొమురయ్య, నరేందర్, శేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాలాఫత్తర్ ఇన్‌స్పెక్టర్‌గా బుచ్చియ్య

చార్మినార్, అక్టోబరు 1 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో అత్యంత కీలకమైన కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎన్.బుచ్చియ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సహకారంతో పాతబస్తీలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు.గతంలో చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన బుచ్చియ్య ఎస్‌బి నుంచి కాలాఫత్తర్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చారు.ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన ఎస్.సుదర్శన్ ఎస్‌బికి బదిలీ అయ్యారు.

కామాటిపుర ఇన్‌స్పెక్టర్‌గా టి.కొమరయ్య.. కామాటిపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా టి.కొమరయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు.సిసిఎస్‌లో పని చేసిన కొమరయ్య కామాటిపుర సిఐగా బదిలీపై వచ్చారు.ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన గవిడి రాంబాబు సిసిఎస్‌కు బదిలీ అయ్యారు. నగరంలోని గోల్కొండ, ఉప్పల్, అల్వాల్, మల్కాజిగిరి పోలీస్ స్టేషన్లలో కొమరయ్య ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు.

వివేకానందనగర్‌లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు

అలంకార రూపాల్లో అమ్మవారు

బోరబండ స్వరాజ్‌నగర్ హరిహర క్షేత్రంలో శ్రీలలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు

యూసుఫ్‌గూడ.. దసరా శరన్నవాత్రుల మహోత్సవాలు సందర్భంగా వెంగళరావునగర్ శ్రీరామంజనేయ స్వామి దేవస్థానం దేవదాయ ధర్మదాయశాఖ శ్రీశ్రీశ్రీదుర్గాభవాని అమ్మవారు శ్రీసరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా జరిగిన పూజకార్యక్రమాలో హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద, ప్రసాద్ శర్మలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి సత్యనారాయణ, చైర్మన్, నాలం సుజాత, కమిటి సభ్యులు ధర్మకర్త మండలి మదుకర్, దిలీప్‌కుమార్, దీక్షితులు పవన్, తదితరులు పాల్గొన్నారు.

ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో భవానీదేవి అలంకారంలో అమ్మవారు

బేగంపేట.. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సికింద్రా బాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయంలో భవానీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి జి.మనోహర్‌రెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు.

బోరబండ స్వరాజ్‌నగర్‌లో.. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం బోరబండ స్వరాజ్‌నగర్‌లో హరిహరక్షేత్రంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. శ్రీలలితా త్రిపుర సుందరి దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈపూజకార్యక్రమలో ఆలయ కమటి సభ్యులు పాల్గొన్నారు.

సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

సంజీవరెడ్డి నగర్.. ప్రభాతవార్త : సేవా భయ్యా సేవా సంఘం నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పి.చరణ్‌సింగ్, రాజేష్ జాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నన 26వ సంవత్సరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఆరవ రోజు మహాలక్ష్మీదేవిగా అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఐఆర్ఎస్ ఇన్‌కమ్ ట్యాక్స్ ప్రిన్సిపల్ కమీషనర్ పి.రియా నాయక్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ జె.పాండురంగనాయక్, జిహెచ్ఎంసి అధికారి మోహన్‌సింగ్‌లు ముఖ్య అతిథిగా పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నాదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజ్‌కుమార్‌యాదవ్, దినేష్‌సింగ్, తరుణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వెంగళరావునగర్ శ్రీరామాంజనేయ స్వామి దేవస్థానంలో దుర్గా భవాని అమ్మవారి సన్నిధిలో పూజల్లో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద

ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో భవానీదేవి అలంకారంలో అమ్మవారు

మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఘనంగా కుంకుమార్చన

జిటియస్ కాలనీ శ్రీభవాని దేవిదసరా శరన్నవరాత్రి పూజల్లోపాల్గొన్న ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త : జిటియస్ కాలనీలోని శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం దేవధాయ ధర్మదాయ శాఖ శ్రీభవాని దేవి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శనివారం శ్రీమహాలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవేడుకల్లో స్థానిక శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ కార్పోరేటర్ దేదిప్యవిజయ్‌కుమార్‌లు పాల్గొని పూజలు నిర్వహించారు. శ్రీమహాలక్ష్మీదేవి పూజలు సహిత కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిన్నరమేష్, కార్యనిర్వాహణ అధికారి జయరామయ్య, కమిటి సభ్యులు సిహెచ్ శ్రీనువాస్, కృష్ణమూర్తి, నరిసంహారావు, లక్ష్మీ, వెంకటేశ్వర్లు, దేవేందర్ శర్మ, నాయకులు సురేష్ ముదిరాజ్, పవన్‌ముదిరాజ్, నర్సింగరావు పాల్గొన్నారు.

నేడు బండ్లగూడ జాగీర్‌లో ఆర్ఎస్ఎస్ పథసంచలన్

నార్సింగి, అక్టోబర్ 1 ప్రభాతవార్త : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) గోల్కొండ భాగ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8గంటలకు బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని జిఆర్‌కె ఫంక్షన్ హాల్ పక్కనే ఉన్న మైదానంలో నిర్వహిస్తున్నట్లు భాగ్ సంఘచాలక్ డాక్టర్ వేద ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.గంటలకు విజయదశమి పర్వదినం విశిష్టత గురించి అతిథులు ప్రసంగిస్తారు. ఈ వేడుకలకు ఓపెన్ టెక్స్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఫైనాన్స్ హెడ్ విశాల్ అగర్వాల్, ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర సహ ప్రచారక్ శ్రీరామ్ భరత్‌లు ముఖ్య అతిథిలుగా విచ్చేస్తున్నట్లు వివరించారు. వక్తల ప్రసంగాల అనంతరం బండ్లగూడ జాగీర్ పుర వీధులలో క్రమశిక్షణకు మారు పేరుగా నిలుస్తున్న స్వయం సేవక్‌ల "పథసంచలన్" కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు హిందూ బంధువులు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు.

గిరిజన రిజర్వేషన్ 10 శాతం పెంపుతో సంబురాలు

తార్నాక, అక్టోబర్ 1 ప్రభాతవార్త: ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంపుతో ఓయూలో సంబురాలు జరుపుకున్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. కరాటే రాజు నాయక్, తెరాసా రాష్ట్ర నాయకులు శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్ పెంపుతో అనేక గిరిజన కుటుంబాల్లో కేసీఆర్ వెలుగులు నింపారని ప్రశంసించారు. గిరిజన విద్యార్థుల గుండెల్లో కేసీఆర్ చిరస్థాయిలో నిలిచిపోతారని చెప్పారు. గిరిజనుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్న సీఎం కేసీఆర్ గిరిజన బంధు కూడా ఇస్తామని చెప్పడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్, పాలమూరు యూనివర్సిటీ విసి ప్రొ.లక్ష్మీకాంత్ రాథోడ్, డా.చంద్రునాయక్, ఓ.యూ ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ డా.మంగునాయక్, తెలంగాణ ట్రైబల్ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు డా. ధనంజయ్ నాయక్, డా.బులు, బీమ్లా, సుదంర్, లక్ష్మణ్ నాయక్, రాజ్‌కుమార్, సైదులు, శరత్, సుబ్బు, ప్రతాప్, భరత్‌తో పాటు పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

ఆర్ట్స్‌కాలేజ్ ముందు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గిరిజనులు

ఏకగ్రీవంగా ఎంపికైన ఖానాపూర్ గ్రామ దేవాలయ నూతన కమిటీ

నార్సింగి, అక్టోబర్ 1 ప్రభాతవార్త : గండిపేట్ మండలం ఖానాపూర్ గ్రామ దేవాల నూతన కమిటీని శనివారం పుర ప్రముఖులంతా కలిసి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కన్నయ్యగారి వెంకటేష్, దుద్దాల రాజులతో పాటు ఉపాధ్యక్షులుగా కుమార్, విఠల్‌రెడ్డి, రాజు, సహ కార్యదర్శిలుగా తోల్‌కట్ట కృష్ణ, మన్నె సురేష్, కరుణాకర్‌రెడ్డి కోశాధికారులుగా సందీప్‌రెడ్డి, శివరాజ్, సత్యనారాయణ, గౌరవ సలహాదారులుగా తలారి మల్లేష్ ముదిరాజ్, శంకరి రమేష్, అమరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, విఠలయ్య, బిక్షపతి, భూపాల్‌రెడ్డి, రాజు, గణేష్, యాదిరెడ్డి, నవీన్ తదితరులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, రాజులు మాట్లాడుతూ ఖానాపూర్ గ్రామంను ఆధ్మాత్మికతకు మారు పేరుగా మార్చేందుకు శక్తివంచన లేకుండా కష్టపడుతామన్నారు.

పాతబస్తీలో డ్రగ్స్‌పై అవేర్‌నేస్ ర్యాలీ

చార్మినార్, అక్టోబరు 1 ప్రభాతవార్త : పాతబస్తీ బహదూర్‌పురలో శనివారం రాయల్ మెడికల్ ఓకేషనల్ జూనియర్ కళాశాల,నవ భారత్ నికార్ సంఘంల సంయుక్త ఆధ్వ ర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవేర్ నెస్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ట్రాఫిక్ ఎసిపి వి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడు తూ ప్రజలు,విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు.విద్యార్థులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర ఇన్‌స్పెక్టర్ ఎ.సుధాకర్,కళాశాల డైరెక్టర్ మహ్మద్ సజ్జాద్ అలీ,నవ భారత్ నికార్ సంఘం అధ్యక్షులు ఎస్.రవి కుమార్,ప్రిన్సిపాల్ అయేషా బేగం,సయ్యద్ అఫ్సర్,డాక్టర్.ఆయేషా బషీర్,సురియా బేగం పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న చార్మినార్ ట్రాఫిక్ ఎసిపి వి.శ్రీనివాస్‌రెడ్డి,బహదూర్‌పుర సిఐ సుధాకర్

మంత్రిని కలిసిన నూతన సీనియర్ సిటీజన్ కౌన్సిల్ సభ్యులు

సంజీవరెడ్డి నగర్, అక్టోబరు 1, ప్రభాతవార్త : సీనియర్ సిటీజన్స్ కౌన్సిల్ ఎస్సార్ నగర్ కార్యాలయమునకు ఎన్నుకోబడ్డ నూతన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు ప్రస్తుత అధ్యక్షులు కె.సహదేవ్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ నూతన కౌనిల్స్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని, కౌన్సిల్ అభ్యున్నతికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి దంపతులు, అధ్యక్షులు మానిక్‌రావుపాటిల్, ప్రధాన కార్యదర్శి జె.ప్రసాద్, వైస్‌ప్రెసిడెంట్ లింగమయ్య, జాయింట్ సెక్రటరీ యాదగిరి, కోశాధికారి వీరారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటనీ ముత్తారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎస్వీఆర్ ప్రభాకర్, ఎస్.మాధవరావు, కె.నాగేశ్వరరావు, సుజాతమ్మ, ఎమ్.మానిక్‌రావు, ఎ.అరవింద్ గౌడ్, పి.పండరయ్య, సిహెచ్ వీఱజు, డి.సుందరనాయి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌తో నూతన సభ్యులు

నగ్నచిత్రాలు జోడించి.. యువతిని వేధిస్తున్న యువకుడి అరెస్టు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 1 ప్రభాతవార్త : ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌ద్వారా పరిచకమైన ఓ యువతితో చాటింగ్‌తో దగ్గరై ఆమె ఫోటోలకు నగ్నచిత్రాలను జోడించి వేధింపులకు గురిచేస్తున్న ఓ యువకుడిని జీడిమెట్ల పోలీసులు శనివారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పవన్ తెలిపన ప్రకారం.. జీడిమెట్ల పరిధిలోని ఓ యువతితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన నవదీప్(19) పరిచయం చేసుకున్నాడు. కొద్దికాలం వీరిమధ్య పరిచయాన్ని ఆలుసుగా తీసుకున్న నవదీప్ ఆయువతికి వివిధ నగ్న చిత్రాలద్వారా యువతి మొఖం పెట్టిక్రింది బాగం నగ్నంగా తయారుచేసి ఆమెకు పంపించసాగాడు. అంతటితో ఆగని నవదీప్ తనకు లక్ష రూపాయలు ఇస్తేతప్ప తాను ఆగనని నగ్నంగా వున్న ఈ యువతి ఫోటోలను అన్ని మాంధ్యమాల్లో ప్రసారం చేస్తానని బెదిరించడం మొదలుపెట్టాడు. దీనితో తీవ్ర మనోవేదనకు గురైన ఆ యువతి జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించింది. దీనితో ఇన్‌స్టాగ్రామ్ ఆకౌంట్, ఫేస్‌బుక్ ఆకౌంట్‌ను తనిఖీచేసి ఎట్టకేలకు నవదీప్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా అసలుదొకంతా బయటపడింది. సూర్యపేట్ జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన నవదీప్ ఇంటర్ వరకు చదువుపూర్తిచేసి ఇన్‌స్టాగ్రామ్‌ను వాడుకుంటూ కాలం గడుపుతున్నాడు. ఇదేసమయంలో జీడిమెట్ల పరిధికి చెందిన యువతి ఇతడి వలలో పడటంతో ఆమెతో కొన్ని నెలలు ఛాటింగ్‌చేసి ఆమెను బ్లాక్‌మెయిల్ చేయటం ప్రారంభించాడు. ఇన్‌స్టాగ్రామ్ ఐపి ఆడ్రస్సు ఆధారంగా నవదీప్‌ను హుజూర్‌నగర్‌లో అదుపులోకి తీసుకుని విచారణ చేసి అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పవన్ తెలిపారు.

రంగురంగుల పూలతో..

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 1, ప్రభాతవార్త : కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేశారు. బతుకమ్మ వేడుకల్లో వివేకానందనగర్ డివిజన్ ఈనాడు కాలనీ వాసులు నవీన్, రామారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

బిడ్ నెం.1, నిట్ నెం. '3' టెండరు ప్రకటన నిట్ నెం.27/CTO/GHMC/2022-23, తేది: 01.10.2022, పని పేరు: GHMC పరిధిలో డిజైన్ బిల్డ్ ఫైనాన్స్ ఆపరేట్ అండ్ ట్రాన్స్ఫర్ (OBFOT) ప్రాతిపదికన (ప్యాకేజీలు-1 నుండి 6) వరకు ఎంపిక చేసిన ప్రదేశాలలో ప్రకటనల స్పేస్‌ను కలుగజేస్తూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మట్టా ప్రక్కల అభివృద్ధి కోసం RFP తిరిగి పిలుపు బిడ్ సమర్పణకు ప్రారంభ తేది & సమయం: 01.10.2022న సా.5.00 గం.ల తదుపరి, చివరి తేది మరియు సమయం: 10.10.2022న ఉ.11.00 గం.లు, అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నెం. చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి కార్యాలయము, 6వ అంతస్తు, GHMC బుద్ధభవన్, సికింద్రాబాద్, శ్రీ కె. ఇజయ్, CTO. GHMC సంప్రదించాల్సిన నెం.040-29880748. మరిన్ని వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.eprocurement.telangana.gov.in పద్ధ చూడవచ్చును.
DIPR.No.7492-PP/CL/Advt/1/2022-23, తేది: 01.10.2022 సం/- చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

ఘనంగా బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినిలు

తార్నాక, అక్టోబర్ 1 ప్రభాతవార్త: శ్రీమేదావి కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. వందలాది మంది విధ్యార్థులు, సిబ్బంది, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడి సంబురాలు జరుపుకున్నారు. విధ్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నామని కళాశాల చైర్మన్ ఇనుగాల సంజీవరెడ్డి, కరస్పాండెంట్ ఇనుగాల రజిత రెడ్డి పేర్కొన్నారు. విధ్యార్థులకు విద్యతో పాటు కల్చరల్ ఈవెంట్స్, సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వార విధ్యార్థులలో సేవా భావం, మంచి గుణాలు అలవాటు అవుతాయన్నారు. కళాశాలలో బతుకమ్మ వేడుకలు, టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని కరస్పాండెంట్ రజితరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ రేలా వెంకట్ రెడ్డి, డిగ్రి కలేజ్ ప్రిన్సిపల్ గీత, ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపల్ వేణుగోపాల్‌రెడ్డి, ఏవో విధ్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కళాశాలలో బతుకమ్మ..

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 1, ప్రభాతవార్త : తెలంగాణ ప్రాంత సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు కూకట్‌పల్లిలోని వివేకానందనగర్ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల విద్యార్థినులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వివేకానందనగర్ డిగ్రీ కళాశాల ఆవరణలో కళాశాల సిబ్బందితో పాటు విద్యార్థినిలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి సాంప్రదాయ దుస్తులు ధరించి కోలాటం, ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కొరడాల నరేష్, డైరెక్టర్ కె.లావణ్య, కరస్పాండెంట్ డాక్టర్ కొరడాల నరేష్, కళాశాల ఫంక్షనల్ డీన్ మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్ బిఎన్ రాజేష్, డీన్ రాజేశ్వరరావు, అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అస్థిత్వానికి ప్రతీక బతుకమ్మ

బండ్లగూడ జాగీర్ కార్యాలయం వద్ద జరిగిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మేయర్ మహేందర్‌గౌడ్, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి

నార్సింగి, అక్టోబర్ 1 ప్రభాతవార్త : తెలంగాణ అస్థిత్వానికి బతుకమ్మ వేడుకలు మారు పేరుగా నిలుస్తున్నాయని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కార్యాలయం వద్ద మహిళా ఉద్యోగినులు, సిబ్బంది, కార్మికులంతా కలిసి తీరొక్క పూలతో అందంగా తయారు చేసిన బతుకమ్మ చుట్టూ ఆడి,పాడి ఆనందపరవశులయ్యారు. ఈ వేడుకలను కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డితో కలిసి మేయర్ మహేందర్‌గౌడ్ బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలకు వాడే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలలో వైరస్, బ్యాక్టీరియాలను నాశనం చేసే శక్తి ఉంటుందన్నారు. పూర్వం అన్ని గ్రామాలలో చెరువులు, చెలిమెలు, బావులలోని నీటినే మనుషులు తాగే వారని, బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేయడంతో ఆ నీరంతా స్వచ్ఛంగా మారేదన్నారు. ప్రకృతిని ఆరాధించడం హిందూ సంస్కృతిలో భాగమన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాతనే సీఎం కేసీఆర్ బతుకమ్మకు రాష్ట్ర పండగ హోదా ఇచ్చారని, అప్పటి నుంచే ఆడపడుచులంతా బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ యాదయ్య, కార్పోరేటర్ రాము తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE Xth HON'BLE SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No.3466 OF 2022
Between:
1) YADAVALLI MANGA VARDHANI W/o. Late Yadavalli Brahmanandam, Aged 72 years, Occ: Housewife, (Aadhar No. 7854 3494 3687)
2) YADAVALLI MADHU SUDAN PRASAD S/o. Late Yadavalli Brahmanandam, Aged 47 years, Occ: Business, (Aadhar No. 8867 0767 3935)
3) YADAVALLI ESHWAR PRASAD S/o. Late Yadavalli Brahmanandam, Aged 40 years, Occ: Private Service, (Aadhar No.5112 1216 7038) 1,2,3 R/o. H.No.1-9-129/22/3/2, Street No. 20, Opp. Ashana Play Ground, Musheerabad, Ramnagar, Hyderabad- 500020.
4) SOMANCHI LAKSHMI BHARATHI W/o. Somanchi V.v. Subrahmanyam, D/o. Late Yadavalli Brahmanandam, Aged 52 years, Occ: Housewife, R/o. Flat no. 303, Balaji Enclave, Bandi Sathaiah Nagar Colony, Ghatkesar Mandal, behind Balaji AC Function Hall Peerzadiguda, Ranga Reddy District-500039. (Aadhar No. 9089 9942 1280)
5) E. LEELAKAMESWARI, W/o. E. Suryanarayana Murthy, D/o. Late Yadavalli Brahmanandam, Aged 51 years, Occ: Housewife,R/o. H.NO. 30-265/25/39/5, PLOT NO. 3839, Venkateswara Nagar, near Church Road Malkajgiri, Hyderabad-500062.(Aadhar No.6614 8157 7276)
...Plaintiff
AND
1. The Tahsildar, Musheerabad Mandal, Hyderabad District, State of Telangana.
2. All Concerned ...Defendants
To
All concerned
Take notice that the plaintiffs has filed the above suit for declaration, declaring them as the legal heirs and successors of deceased Late Yadavalli Brahmanandam, and the said case posted to 21-10-2022. if any person or persons having any claims, objections if whatsoever, they may appear either in person or through an Advocate before the above Hon'ble Court on 21-10-2022 at 10-30 A.M. Otherwise the matter will be decided bas

బస్ టెర్మినల్ అలైన్‌మెంట్ పనుల్లో ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : బస్‌టెర్మినల్ అలైన్‌మెంట్ పనుల్లో ఇబ్బందులు జరగకుండా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆటోనగర్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో త్వరలో నిర్మించనున్న బస్‌టెర్మినల్ పనుల్లో భాగంగా శనివారం ఆర్ అండ్ బి చీఫ్‌ఇంజినీర్ గణపతిరెడ్డిని కలిసి చర్చించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి టెర్మినల్‌కు సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశామన్నారు. ఆటోనగర్ క్రిడ వద్ద అంతర్జాతీయ స్థాయిలో నిర్మించే బస్‌టెర్మినల్‌లో రోడ్డు వెడల్పు పనుల్లో బస్‌టెర్మినల్‌కు ఇబ్బందులు జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆటోనగర్ వద్ద నూతన ఫ్లైఓవర్ వస్తుందని, హయత్‌నగర్ క్రాస్ రోడ్డు వద్ద తొర్రురు రోడ్డుకు వెళ్ళడానికి నూతన అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరారు. భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యతలెత్తకుండా అండర్‌పాస్ నిర్మించాలని సూచించారు. తొర్రురు క్రాస్ రోడ్డులో చాలా కాలనీలు ఉన్నాయని, తప్పకుండా అండర్‌పాస్ నిర్మించాలని కోరారు. తన విజ్ఞప్తికి అధికారులు సానుకూలం గా స్పందించారని తెలిపారు. అతి త్వరలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు లేకుండా పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, భాస్కర్‌సాగర్, గుడాల మల్లేశ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల పెంపు చారిత్రాత్మక నిర్ణయం సామ : సుందర్‌రెడ్డి

కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న సుందర్‌రెడ్డి

సైదాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త: గిరిజనుల రిజర్వేషన్‌ను 10శాతానికి పెంచి ముఖ్యమంత్రి కెసిఆర్ చరిత్ర సృష్టించారని యాకుత్‌పుర నియోజకర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి అన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి శనివారం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అనంతరం సుందర్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల రిజర్వేషన్‌ను 6 నుంచి 10 శాతానికి పెంచి అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధిని మరోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం చాటి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ లక్ష్మిదేవి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వనస్థలిపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త : బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌సౌత్‌లోని శ్రీ భూలక్ష్మి, గణపతి, వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు అమ్మవారికి కళశారాధన, పుష్పార్చన, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు, వేద పండితులచే ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయంలో ప్రతి అమావాస్యరోజు లక్ష్మీహోమం, ప్రతి పౌర్ణమికి ఛండీహోమాలు నిర్వహించబడతాయని ప్రధానర్చకులు రామలింగేశ్వరశర్మ తెలిపారు. ఆదివారం చండీహోమం నిర్వహించబడుతుందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎన్.రాజశేఖర్, కట్టా కృష్ణారెడ్డి, రవిశర్మ, శివ, సుదర్శన్‌గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

నేచురల్ గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ సిఐటియు రాస్తారోకో

తుర్కయంజాల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : పెంచిన సిఎన్‌జి గ్యాస్‌ధర 40%పెంపును వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ అధ్వర్యంలో రోడ్ ట్రాన్స్‌పోర్టు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు తుర్కయంజాల్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సబ్యులు డి.కిషన్, ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి రుద్రకుమార్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇంధనం ధర పెంచుతూ ట్రాన్స్‌పోర్టు కార్మికులపై జీవితాలతో ఆటలాడుతున్నారని అన్నారు. పెంచిన నేచురల్ గ్యాస్ తగ్గించి, పెట్రోల్ డీజిల్, గ్యాస్‌పై జిఎస్టిని వర్తింపజేసి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, ఎన్.ధర్మారెడ్డి గుండా బాలరాజ్, ఎస్. వెంకట్‌రెడ్డి, బద్దం చెన్నారెడ్డి, లింగారెడ్డి, యాదగిరి, హనుమంత్‌రెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : రంగారెడ్డిజిల్లా కోర్టు ఆవరణలో శనివారం సాయంత్రం మహిళలు బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జ్ ఏ.శ్రీదేవి ఆధ్వర్యంలో న్యాయ సేవాసదన్ భవనం వద్ద మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

హయత్‌నగర్, అక్టోబరు 1 ప్రభాతవార్తః గిరిజన రిజర్వేషన్లు 10 శాతానికి పెంచడం హర్షనీయమని టీఆర్ఎస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షుడు హరికృష్ణ అన్నారు. రిజర్వేషన్ల పెంపును స్వాగతిస్తూ కేసీఆర్, కేటీఆర్, సుధీర్ రెడ్డి చిత్రపటాలకు శనివారం డివిజన్ కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచి ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకున్నాడన్నారు. కార్యక్రమంలో నాయకులు కొర్ర శంకర్‌నాయక్, నెహ్రూనాయక్, శ్రీకాంత్, లింగం మనోజ్, రాదిక, రవినాయక్ పాల్గొన్నారు.

మాల్ మైసమ్మ ఆలయంలో పూజలు

ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ పరిధిలోని పలుఆలయాల్లో శనివారం కార్పొరేటర్ మందముల్ల రజితపరమేశ్వర్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ మాల్ మైసమ్మ ఆలయం, పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోరంపేట కృష్ణ, పోగుల దయాకర్‌రెడ్డి, పోగుల ఎల్లారెడ్డి, ఈగ అంజయ్య, భాస్కర్, హనుమంతు, గొరిగె ఐలయ్య, శాగ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంబరాల పేరిట రోడ్డు బంద్ చేస్తారా?: చల్లా ఆగ్రహం

సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: బతుకమ్మ సంబరాల పేరిట మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని ప్రధాన జిల్లెలగూడ సంద చెరువుకట్ట రోడ్డును ఉదయం నుండి రాత్రి వరకు బంద్ చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగజేయడం సరికాదని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఐదు గ్రామాలకు, దాదాపు 200 కాలనీలకు వెళ్ళే జిల్లెలగూడ చెరువు కట్ట రోడ్డును బంద్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన శనివారం పార్టీ శ్రేణులతో కలిసి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ ఉత్సవాలకు తాము వ్యతిరేకం కాదనీ అయితే గంటో లేక రెండు గంటలో రహదారి బంద్‌చేస్తే సమంజసంగా ఉండేదనీ అలా కాకుండా ఉదయంనుండి రాత్రివరకు రోడ్డును బంద్ చేయడం ప్రజలను ముమ్మాటికీ ఇబ్బందులకు గురి చేయడమేనని ఆయన అన్నారు. ఈ ధర్నాలో డిసిసి ఉపాధ్యక్షుడు ఎరుకల వెంకటేశ్‌గౌడ్, కార్పొరేటర్లు చల్లా కవితా బాల్‌రెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం, మాజీ వార్డు మెంబర్ కీసర యాదిరెడ్డి, నాయకులు ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, విజయ వర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వినయ్‌నగర్‌లో 'మాత కి చౌకి'

సైదాబాద్, అక్టోబరు 1 ప్రభాతవార్త: ఐఎస్‌సదన్ డివిజన్ వినయ్‌నగర్‌కాలనీలోని శ్రీ విజయ వినాయక స్వామి ఆలయం వద్ద శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం 'మాత కి చౌకి' నిర్వహిస్తున్నట్లు దేవాలయ ఛైర్మన్ చీకోటి ప్రవీణ్ కుమార్ తెలిపారు. మురారి దైమ భజన మండలి టీం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మాత కి చౌకి అనంతరం అన్నదానం ఉంటుందని భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

కంటి చూపు పట్ల జాగ్రత వహించాలి : కొత్తకుర్మ సత్తయ్య

రైతులకు కళ్లజోళ్లను అందజేస్తున్న సత్తయ్య తదితరులు

తుర్కయంజాల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు కంటి చూపుపట్ల జాగ్రత్త వహించాలని రైతుల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. రైతులు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని కంటిచూపు పట్ల జాగ్రత వహించాలని డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య అన్నారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కంటి చూపును కాపాడుకునేందుకు ప్రతిఒక్కరు ఎప్పటికప్పుడు రైతులు జాగ్రత్త వహించాలని, వారి బాధలను గమనించిన రైతులకు వెంటనే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 108 మంది రైతులకు కళ్ళజోళ్ల పంపిణీ చేసారు. కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ రామ్‌రెడ్డి, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, కొంద్రు స్వప్న శ్రీనివాస్, సీఈఓ రామదాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : అడిషనల్ డిసిపి

పూజలు నిర్వహిస్తున్న అడిషనల్ డిసిపి శ్రీనివాస్‌రెడ్డి

మలక్‌పేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త : ఉత్సవాలను శాంతియుతంగా వాతావరణంలో జరుపుకోవాలని అడిషనల్ డిసిపి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఓల్డ్ మలక్‌పేటలోని శ్రీ పోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత పూజకు ఆయన విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిటి శ్రీధర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రధాత పిటి శంకర్‌ముదిరాజ్ కుటుంబ సభ్యులు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిన్నుసింగ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి లక్ష్మీప్రసన్న పూజలు

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మిప్రసన్న తదితరులు

వనస్థలిపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త : శ్రీ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లో జై భవానీ-జై శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారిని శనివారం మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సన్నీ గౌడ్, శివ, ప్రభాకర్, అశోక్‌గౌడ్, చంద్రకాంత్‌గౌడ్, ప్రదీప్, నరేష్, బబ్లూ, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలతో మహిళల్లో నూతనోత్తేజం : కావ్యా కిషన్‌రెడ్డి

ఉత్సవాలను ప్రారంభించిన బతుకమ్మలతో వచ్చిన మహిళలకు అభివాదం చేస్తున్న కావ్యా కిషన్‌రెడ్డి, అందెల

సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: బతుకమ్మ ఉత్సవాలతో మహిళల్లో నూతనోత్తేజం వెల్లువిరుస్తున్నదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి గంగాపురం కావ్యారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మున్సిపల్ క్రీడా మైదానంలో శుక్రవారం రాత్రి కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలకు ఆమె మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములుయాదవ్ తదితరులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలను ప్రారంభించి మహిళలతో కలిసి బతుకమ్మ, కోలాటం ఆడారు. అనంతరం కావ్యారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ సంబరాలవల్ల మహిళల్లో ఐక్యత పెరుగుతున్నదని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఉత్తమ బతుకమ్మలకు సంబంధించి మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనితారాణి ప్రభాకర్, రాత్లావత్ నీలా రవినాయక్‌లతో పాటు బిజెపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

శ్రీ కట్టమైసమ్మ ఆలయంలో ఘనంగా నవరాత్రి పూజలు

శ్రీ కట్టమైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, అక్టోబరు 1 ప్రభాతవార్త : రామంతాపూర్ ప్రధాన రహదారిలోని పెద్ద చెరువు కట్టపై ఉన్న శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఆలయకమిటి నేతలు బండారు వెంకట్రావ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారంఆలయంలో అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ఉదయం 6 గంటలకు అమ్మవారికి అభిషేకం, మూలమంత్ర హోమం, సాయంత్రం కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం క్షీరన్నం, దద్దోజనం, పులిహోర అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి కళాశాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

నాచారం, అక్టోబర్ 1 ప్రభాతవార్త : గీతాంజలి మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. కళాశాలల చైర్మన్ ఎం.నాగలక్ష్మి సతీష్‌కుమార్, డైరెక్టర్ సతీష్ మతుకమ్మ ఆడి సందడి చేసి విద్యార్థుల్లో ఉత్సహాన్ని నింపారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి బతుకమ్మలను మధ్యలో ఉంచి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడి సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ పూలను పూజించే మన సంస్కృతి ఎంతో గొప్పదన్నారు. వీటన్నింటిపై పిల్లలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి సంతోష్, నవీన్‌తో పాటు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ : ఎమ్మెల్యే బేతి

ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త : ఉప్పల్ మండల పరిధిలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు శనివారం ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, శాంతిసాయిజెన్‌శేఖర్ చేతుల మీదుగా అందజేశారు. హబ్సిగూడలో ఉప్పల్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్దిదారులకు చెక్‌లు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పేదింటిఆడపిల్లలకు కల్యాణలక్ష్మి పథకం ద్వారా చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 64 మంది లబ్దిదారులకు చెక్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వరరెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, సాయిజెన్ శేఖర్, వేముల సంతోష్‌రెడ్డి,పల్లె నర్సింగ్‌రావు, డా.బి.వి.చారి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో పాఠకులతో ఛైర్మన్ సమావేశం

సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : బడంగ్‌పేట్ దావూద్ ఖాన్‌గూడలోని రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం పాఠకులతో ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొన్ని నెలల క్రితమే ప్రారంభమైన గ్రంథాలయం అందిస్తున్న సేవలు, సమస్యలపై ఆయన పాఠకులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గ్రంథాలయంలో సదుపాయాల విషయమై ఆయన పాఠకుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అయితే సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన పాఠకులు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలనీ జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. వీటిపై ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

పండక్కి ఉరెళ్తున్నారా?.. పోలీసుల సూచనలు పాటించండి: ఇన్స్‌పెక్టర్ మహేందర్‌రెడ్డి

సంచార ఆటోను ప్రారంభిస్తున్న ఇన్స్‌పెక్టర్ మహేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: దసరా పండుగ కోసం స్వగ్రామాలకు వెళ్తున్న ప్రజలు పోలీసుల సూచనలు పాటించి తమ ఇళ్ళల్లో దొంగతనాలు కాకుండా చూసుకోవాలని మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి కోరారు. దొంగతనాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి వీలుగా పిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంచార ఆటోను శనివారం ఇన్స్‌పెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊర్లకు వెళ్ళే వారు విలువైన వస్తువులు ఇళ్ళల్లో భద్రపరచరాదనీ, బ్యాంకు లాకర్లో లేక భద్రత ఉన్న చోట దాచుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి ప్రధాన దోర్లకు సెంట్రల్ లాక్ ఏర్పాటు చేసుకోవాలనీ, ఇంట్లో ముందు గదిలో లైట్ వెలిగిఉండేలా చూసుకోవాలని కోరారు. ఊర్లకు వెళ్లే ముందు నమ్మకస్తులకు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. వీలైతే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు చెత్త రహిత మున్సిపాలిటీ అవార్డు

అవార్డు అందుకుంటున్న మేయర్ పారిజాత, కమీషనర్

సరూర్‌నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ 2022 సంవత్సరానికి గాను పారిశుధ్యం, చెత్త రహిత మున్సిపాలిటీల విభాగంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అవార్డు లభించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డిలు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ పారిజాత మాట్లాడుతూ కార్పొరేషన్‌కు అవార్డు రావడం సంతోషం ఉందనీ అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

వేగవంతంగా అభివృద్ధి పనులు: మంత్రి

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : నియోజకవర్గంలో వేగవంతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఆర్కేపురం డివిజన్ సౌభాగ్యపురకాలనీ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ఆర్చ్ శంకుస్థాపన కార్యక్రమం శనివారం సాయంత్రం మంత్రి సబిత చేతులమీదుగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సబిత దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్కేపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ దేవాలయం ప్రతినిధులు పాల్గొన్నారు.

దేవాలయంలో పనిచేసే కార్మికులకు చీరల పంపిణీ

చీరలు పంపిణీ చేస్తున్న మధుర ఉపేందర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: పలు దేవాలయాల్లో పనిచేసే కార్మికులకు యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిలుక మధురఉపేందర్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని దేవాలయాలల్లో పనిచేసే మహిళలకు దసరా పండుగ సందర్భంగా వాసవికాలనీలోని వారి నివాసంలో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు తాము అండగా నిలుస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపూర సైదులు, బొడ్డుపల్లి మహేందర్, వంగాల శ్రీకాంత్‌రెడ్డి, జహంగీర్, విప్లవ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు అసరా ఫించన్లు : ఎమ్మెల్యే బేతి

చిలుకానగర్‌లో లబ్దిదారులకు అసరా కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ గీత తదితరులు

ఉప్పల్, అక్టోబరు 1 ప్రభాతవార్త : అసరా పథకం నిరుపేదలకు ఒక వరంలాంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్లు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు చిలుకానగర్ డివిజన్‌కు చెందిన పలువురు లబ్దిదారులకు కల్యాణపురికాలనీ కమ్యూనిటిహాల్‌లో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో అర్హులైన వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం ఫించన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి అరుణకుమారి, ప్రాజెక్ట్ అధికారి రమాదేవి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, జనుంపల్లి వెంకటేశ్వరరెడ్డి, పల్లె నర్సింగ్‌రావు, గుడి మధుసూధన్‌రెడ్డి, కొండలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి: ప్రధాన న్యాయమూర్తి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి హరికృష్ణభూపతి

ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త : లోక్‌అదాలత్ ద్వారా అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని లోక్‌అదాలత్‌తో సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి సి.హరికృష్ణభూపతి సూచించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలమేరకు ప్రధాన న్యాయమూర్తి సి.హరికృష్ణభూపతి ఆధ్వర్యంలో